క్లుప్తంగా

కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో



నిరసన తెలుపుతున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: నేషనల్ హెరాల్డ్ కేసు చార్జి షీటులో సోనియా, రాహుల్‌గాంధీ పేర్లను చేర్చడాన్ని నిరసిస్తూ యైటింక్లయిన్ కాలనీ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కాలనీ, పోతనకాలనీ ప్రధానరోడ్డు చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాదారణ చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం ఈడీ చార్జి షీట్‌లో వారి పేర్లు చేర్చి అక్రమంగా కేసులు పెడుతోందని ఆరోపించారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, శంకర్ నాయక్, సాగంటి శంకర్, మార్క రాజు, చక్రపాణి, తిరుపతిరెడ్డి, రాములు, కేశవులు, మహేశ్, రాజిరెడ్డి, సారయ్య నాయక్, అవినాష్, అప్సర్, అజయ్, కుమార్, సునీత, రజిత, రాజేశ్వరి పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి



మాట్లాడుతున్న నరేశ్

యైటింక్లయిన్‌కాలనీ: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాకార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈ.నరేశ్ పిలుపునిచ్చారు. యైటింక్లయిన్‌కాలనీ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్నివర్గాల ప్రజలు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు బి.అశోక్, రాజనర్సు, పోచయ్య, లింగయ్య, శారద, అనసూర్య ఉన్నారు.

షీటీంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న షీ టీం సభ్యులు

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్‌లో ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న మహిళా కూలీలకు శుక్రవారం షీటీం ఇన్‌చార్జి లావణ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీటీం సభ్యురాలు స్వప్న మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ గురించి మహిళలకు వివరించారు. ఎవరైనా విద్యార్థులు, మహిళలు వేధింపులకు గురైతే 63039 23700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు మౌనిక, సురేశ్, సీనియర్ మేట్ స్వప్న, కూలీలు పాల్గొన్నారు.

గుడ్ ఫ్రైడే వేడుకలు



చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు వడ్కాపూర్, పెద్దాపూర్, తేలుకుంట, కుమ్మరికుంట గ్రామాల్లో క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు మధు, ఇసాక్ భక్తులతో ప్రార్థనలు చేయించారు. ఎదుల్ల కనుకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డీటీకి తహసీల్దార్ బాధ్యతలు అప్పగింత

రామగుండం: రామగుండం డిప్యూటీ తహసీల్దార్ శ్రీపాద ఈశ్వర్‌కు తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగించారు. శుక్రవారం ఆయన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

బాధ్యతలు స్వీకరించిన ఆర్‌పీఎఫ్ సీఐ

రామగుండం: రామగుండం రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) సీఐ కె.రాజేంద్రప్రసాద్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కొనసాగిన బుర్ర సురేశ్‌గౌడ్ ఖమ్మం సీఐగా బదిలీపై వెళ్లారు. హెచ్ఆర్‌సీఐ జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్‌పీఎఫ్ సీఐను కలిసి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు బోగె లింగమూర్తి, చాగంటి శాంతమ్మ, రామ్‌కుమార్, ఉప్పరి లక్ష్మణ్, ఎండీ.సలీంపాషా, దండుగుల శ్రీనివాస్, ఆరె లక్ష్మి తదితరులు ఉన్నారు.

ఎనిమిదేళ్లుగా అద్దె భవనాల్లోనే..

- ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు కరువు
- వేరు వేరు చోట్ల ప్రభుత్వ కార్యాలయాలు
- అవస్థలు పడుతున్న పాలకుర్తి మండల ప్రజలు
- దృష్టిసారించని పాలకులు, అధికారులు



అద్దె భవనంలో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయం

పాలకుర్తి: రామగుండం నియోజకవర్గ పరిధిలో నూతన మండల కేంద్రంగా ఏర్పాటైన పాలకుర్తి మండలానికి సంబంధించి మండల కార్యాలయాలకు శాశ్వత భవనాలు లేకపోవడంతో మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. 2016లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం నూతనంగా మండల కేంద్రాలను ఏర్పాటు చేయగా ఉమ్మడి రామగుండం పరిధిలో గల అంతర్గాం, పాలకుర్తి గ్రామాలు మండల కేంద్రాలుగా ఏర్పాటయ్యాయి. దాదాపు ఎనిమిదేళ్లు పూర్తయినా ఇప్పటికీ మండల కార్యాలయాల భవన నిర్మాణాలకు మాత్రం మోక్షం లభించడం లేదు. దీంతో అటు అధికారులు, ఇటు మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామానికో కార్యాలయం..

మండల ప్రజలకు సేవలందించే వివిధ విభాగాలకు చెందిన కార్యాలయాలను అధికారులు ఒక్కో గ్రామంలో ఒక్కో కార్యాలయం చొప్పున ఏర్పాటు చేశారు. అవి కూడా అద్దె భవనాల్లో కొనసాగుతోంది. కార్యాలయాల నిర్వహణ భారం అధికారులకు తలనొప్పిగా మారుతోంది. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని పాలకుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అయితే ఆ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి స్లాబ్ పెచ్చులు ఊడి పడుతుండటంతో పక్కనే గల భవిత భవనంలోకి కార్యాలయాన్ని మార్చారు. తహసీల్దార్ కార్యాలయాన్ని మొదట బసంత్‌నగర్‌లో ఏర్పాటు చేయగా బసంత్‌నగర్ నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటైన సమయంలో పాలకుర్తి గ్రామస్తుల ఒత్తిడి మేరకు అదే పంచాయతీ పరిధిలోని బక్కరాజంపల్లిలోని ఓ పాత రైసుమిల్లులో తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయాధికారి కార్యాలయాన్ని పాలకుర్తి మండల రైతువేదికలో తాత్కాలికంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ట్రాన్స్‌కో, మహిళా మండల సమాఖ్య కార్యాలయాలు బసంత్‌నగర్ బస్టాండ్ సమీపంలోని పాత పోలీస్‌స్టేషన్ భవనంలో కొనసాగుతున్నాయి. మండల విద్యాధికారి కార్యాలయం బసంత్‌నగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన భవనంలో కొనసాగుతోంది. వివిధ విభాగాలకు సంబంధించిన కార్యాలయాలు ఒక్కో గ్రామంలో ఉండటంతో మండల ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు..

ప్రస్తుతం పాలకుర్తి మండలంలో రామగుండం నియోజకవర్గం పరిధిలోని 13గ్రామాలు, మంథని నియోజకవర్గంలోని 4గ్రామాలు కలిపి 17గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలు మండల కార్యాలయాలకు రావాలంటే సరైన బస్సు సౌకర్యం లేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి త్వరితగతిన మండల కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కరించాలి



గ్రామస్తులం ఏదైనా పని నిమిత్తం మండల కార్యాలయాలకు వెళ్లాలంటే సొంత వాహనంలోనైనా వెళ్లాలి. లేదంటే వాహనం మాట్లాడుకుని వెళ్లాలి. ఊరికొక కార్యాలయం ఉండటంతో రవాణా చార్జీల భారం అధికం అవుతోంది. మహిళలు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలి.

– బండారి ప్రసాద్, ఎల్కలపల్లి

ఒకేచోట ఏర్పాటు చేయాలి



మాది మంథని నియోజకవర్గంలోని బామ్లానాయక్‌తండా. మా గ్రామానికి ఎలాంటి బస్సు సౌకర్యం లేదు. మండల కార్యాలయానికి వెళ్లాలంటే ప్రైవేటు వాహనాలే దిక్కు. అది కూడా రెండు, మూడు చోట్ల వాహనాలు ఎక్కుతూ, దిగుతూ వెళ్లాలి. మండలంలోని అన్ని గ్రామాలను కలుపుతూ బస్సు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. దీంతో పాటు కార్యాలయాలన్ని ఒకేచోట నిర్మించాలి. – బదావత్ రాజునాయక్, మాజీ సర్పంచ్

స్థలం కేటాయించాం



పాలకుర్తి మండల కార్యాలయాల శాశ్వత భవన నిర్మాణాల కోసం ఇటీవల బసంత్‌నగర్ విమానాశ్రయ ప్రతిపాదిత స్థలం సర్వే నంబర్ 413లో పది ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాం. నిధులు కూడా మంజూరయ్యాయి. టెండరు ప్రక్రియ పూర్తికాగానే నిర్మాణ పనులు ప్రారంభిస్తారు.

– జ్యోతి, మండల తహసీల్దార్

నిరుపేద మహిళకు ఆర్థిక చేయూత



నగదు అందజేస్తున్న పల్లెర్ల రమేశ్

కోల్‌సిటీ: గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన ఎస్.రమ అనే పేద మహిళకు యూఎస్‌ఏకు చెందిన సహృదయ ఫౌండేషన్ సహకారంతో నీడ స్వచ్ఛంద సంస్థ బాత్రూం నిర్మించడానికి శ్రీకారం చుట్టింది. ఆరేళ్ల క్రితం రమ భర్త చనిపోవడంతో, ఇద్దరు పిల్లలతో కలిసి ఒకే గదిలో ఉంటున్నారు. పాత గోడలు కావడంతో ఇటీవల ఇంటి ముందు గోడతోపాటు బాత్రూం కూడా కూలిపోయింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళ దీన పరిస్థితి తెలిసిన పరిచయస్తులు బాత్రూం నిర్మాణానికి ఇటుకలు అందించారు. కానీ సిమెంటు బస్తాలు, కూలీలకు డబ్బుల్లేకపోవడంతో బాత్రూం నిర్మాణం ఆగిపోయింది. విషయం తెలుసుకున్న నీడ అధ్యక్షుడు పల్లెర్ల రమేశ్‌గౌడ్ యూఎస్‌ఏకు చెందిన సహృదయ ఫౌండేషన్ తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించారు. రమేశ్‌గౌడ్ శుక్రవారం రమ ఇంటికి వెళ్లి బాత్రూం నిర్మాణానికి అవసరమైన సిమెంటు బస్తాలు, లేబర్ కూలీలకు అవసరమైన డబ్బులు అందించారు. సామాజిక విద్యావేత్త సూర్యదేవర జ్యోతి, భరోసా ఫౌండేషన్ అధ్యక్షురాలు నసీమా పాల్గొన్నారు.

సింగరేణి సీఅండ్‌ఎండీకి సన్మానం



సన్మానిస్తున్న జనక్‌ప్రసాద్

గోదావరిఖని: ఒడిషాలోని నైనీ బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించిన సంస్థ సీఅండ్‌ఎండీ బలరాంను ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ సన్మానించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సీఅండ్‌ఎండీని కలిసి అభినందనలు తెలిపారు. 2016లో నైనీ ప్రాజెక్టు ప్రారంభించగా తొమ్మిదేళ్లలో తట్ట మట్టికూడా తీయలేదని, అదే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 16నెలల్లో నైనీ ప్రాజెక్టులో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించడం గొప్ప విషయమన్నారు.

కలెక్టర్‌కు వినతి

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగంలో ర్యాగ్ పిక్కర్లు (రిక్షా కార్మికులు)గా పని చేస్తున్న కార్మికులకు మ్యాచింగ్ గ్రాంట్స్ ద్వారా వేతనాలు చెల్లించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్, ఏఐటీయూసీ కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు ఎం.ఏ.గౌస్ డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు శుక్రవారం ఈ విషయంపై వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. సీనియార్టీ ప్రకారంగా ఔట్ సోర్సింగ్ కార్మికులుగా ర్యాగ్ పిక్కర్లను నియమించాలని కోరారు. గతంలో ర్యాగ్ పిక్కర్ల నుంచి 70మంది కార్మికులను సీనియార్టీ ప్రకారంగా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా తీసుకున్నారని, మిగతా 130 మందిని కూడా అదే తరహాలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా నియమించాలని కోరారు.

ప్రభుత్వ విప్‌కు వినతి

ధర్మారం: పట్టా సర్టిఫికెట్ల ఆధారంగానే 20ఏళ్ల క్రితం ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నామని, రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని మండల కేంద్రానికి చెందిన ఎస్సీకాలనీవాసులు శుక్రవారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంపెల్లి రాజేశం ఆధ్వర్యంలో దాదాపు 50మంది మహిళలు ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విప్‌ను కలిశారు. స్పందించిన విప్ తహసీల్దార్ వకీల్‌కు గృహ నిర్మాణాల కూల్చివేతలను తాను పరిశీలించేంత వరకు నిలిపివేయాలని ఫోన్‌లో ఆదేశించినట్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తెలిపారు.

సంక్షిప్త వార్తలు

• నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దపల్లిరూరల్: పట్టణ శివారు రంగంపల్లి ప్రాంతం, కోర్టు ఏరియా, విష్ణుపురికాలనీ, కమాన్‌రోడ్, పోలీస్‌స్టేషన్, సివిల్ ఆసుపత్రి ప్రాంతంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7గంటల నుంచి 9 వరకు 11కేవీ ఫీడర్ మరమ్మతు పనులు, చెట్లకొమ్మలు తొలగించే పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

గోదావరిఖని పరిధిలో..

గోదావరిఖనిటౌన్: 33కేవీ లైన్ విద్యుత్ మరమ్మతు దృష్ట్యా శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని గోదావరిఖని ఏడీఈ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. రామమందిర్, జనగాం, పీజీ సెంటర్, గౌతమినగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

సుల్తానాబాద్ మండలంలో..

సుల్తానాబాద్: మండలంలోని నారాయణపూర్ గ్రామంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సుల్తానాబాద్ ట్రాన్స్‌కో ఏఈ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు.

రామగుండం సబ్‌స్టేషన్ పరిధి..

రామగుండం: రామగుండం సబ్‌స్టేషన్‌లో పునరుద్ధరణ పనుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అంతర్గాం మండల ట్రాన్స్‌కో ఏఈ శంకర్ తెలిపారు.

ముత్తారం మండలంలో..

ముత్తారం: మండలంలోని లక్కారం, అడవి శ్రీరాంపూర్ గ్రామాల్లో శనివారం సాయంత్రం 4గంటల నుంచి 5:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఇన్‌చార్జి ట్రాన్స్‌కో ఏఈ సంతోష్ రెడ్డి తెలిపారు.

• ఉచిత వైద్యశిబిరం వినియోగించుకోండి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ఆర్జీ–2 ఏరియా యజమాన్యం ఆధ్వర్యంలో మాతా రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద వారి సౌజన్యంతో 20న స్థానిక సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించనున్న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆర్జీ–2 ఏరియా డీజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి అనిల్‌కుమార్ తెలిపారు. ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

• విద్యుదాఘాతంతో గడ్డివాము దగ్ధం

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో తోట శ్రీనివాస్‌కు చెందిన పొలంలోని గడ్డివాము శుక్రవారం విద్యుదాఘాతంతో దగ్ధం అయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్‌కు చెందిన పొలంపై ఉన్న హైలెవల్ విద్యుత్ వైర్ల నుంచి నిప్పురవ్వలు పడి గడ్డిపై పడటంతో మంటలు అంటుకున్నాయి. దీంతో ఎకరం పొలానికి చెందిన గడ్డి పూర్తిగా కాలిబూడిదైంది.

• బీఆర్‌ఎస్ సభ పోస్టర్ల చించివేత అవివేకం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని అంకంపల్లెలో బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చించివేయడం అవివేకమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ఉద్యమనేత ఆకుల స్వామి వివేక్ పటేల్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. పార్టీ నాయకులు జాగిలపు నర్సింగం, నాంసాని నాగరాజు, ఆకుల మల్లయ్య, గట్టు సంపత్, సతీశ్, కంచన శ్రీనివాస్ ఉన్నారు.


• మేరసంఘం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

ధర్మారం: మేర సంఘం మండల అధ్యక్షుడిగా మామిడిశెట్టి శ్రీనివాస్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మామిడిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఓదెల నరేశ్, కోశాధికారిగా కందుల సతీశ్, ఉపాధ్యక్షులుగా మామిడిశెట్టి చిన్న కొమురయ్య, కొత్తకొండ నగేష్, ప్రచార కార్యదర్శిగా కందుల మల్లేశం, సహాయ ప్రచార కార్యదర్శిగా ఓదెల చిన్న సంతోష్, సహాయ కార్యదర్శిగా ఓదెల రమేశ్, ముఖ్య సలహాదారులుగా శ్రీనివాస్, పెద్ద కొండయ్య, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సహకారంతో మేరు భవన ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

• లక్ష్మీనారాయణస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా హరికిషన్

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాలలో అతి పురాతనమైన లక్ష్మీనారాయణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా పురం హరికిషన్‌తో పాటు డైరెక్టర్లను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. శుక్రవారం ఆలయ ఆవరణలో చైర్మన్‌గా పురం హరికిషన్, డైరెక్టర్లు చొప్పరి సుమన్, గడ్డం శంకర్‌గౌడ్, బొజ్జ రమేశ్, కలువల స్వరూప, పురోహితులు ప్రద్యుమ్న చారితో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు.

ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న శ్రీనివాస్

మంథని: వరిధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపడతామని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంకటాపూర్, అడవిసోమన్‌పల్లి, ఖాన్‌సాయి పేట్, సిరిపురం, గుంజపడుగు, నాగారం, కన్నాల, విలోచవరం, సూరయ్యపల్లి, కాకర్లపల్లి వరిధాన్యం కేంద్రాలను ఆయన శనివారం ప్రారంభించారు. ఆరెంద కేంద్రాన్ని సంఘం డైరెక్టర్ గడ్డం పోచం, మల్లారం కేంద్రాన్ని డైరెక్టర్ పెద్దిరాజు ప్రభాకర్, స్వర్ణపల్లి కేంద్రాన్ని డైరెక్టర్ సిరిమూర్తి ఓదెలు, నాగేపల్లి కేంద్రాన్ని డైరెక్టర్ రావికంటి సతీశ్ కుమార్ ప్రారంభించారు.

సింగరేణి వార్తలు

సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు శుక్రవారం జీఎం ఎస్.సుధాకర్‌రావు ఆదేశాల మేరకు క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. 167 ఖాళీ క్వార్టర్లు ఉండగా ఫ్రెష్ అలాట్‌మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కోసం 31 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం బి.వి.సత్యనారాయణ తెలిపారు. 11 మంది ఉద్యోగులు హాజరై 10 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారని, వారికి త్వరలోనే అలాట్‌మెంట్ లెటర్లు ఇస్తామని పేర్కొన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, డీపీఎం గుర్రం శ్రీహరి, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, ఎస్టేట్ విభాగం అధికారి మణీదీప్‌రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యం అలవర్చుకోవాలి



నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్లు

గోదావరిఖని: వృత్తి నైపుణ్యాన్ని అలవర్చుకుని సంస్థలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య ఆకాంక్షించారు. జీఎం కార్యాలయంలోని తన చాంబర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన 10మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. వారసత్వంగా లభించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గైర్హాజరు కాకుండా, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. సీనియర్ల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తూ ఉన్నతిస్థాయికి ఎదగాలన్నారు. యూనియన్ నాయకులు జీగురు రవీందర్, ఎస్‌వోటూ జీఎం రాముడు, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమంపై దృష్టిపెట్టండి



సమావేశం నిర్వహిస్తున్న జీఎం నాగేశ్వరరావు

రామగిరి: ఏపీఏ డివిజన్‌లో నిర్వహించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమంపై సంక్షేమాధికారులు దృష్టి పెట్టాలని ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు సూచించారు. జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఏరియా పర్సనల్ విభాగం అధికారులు, గని వెల్ఫేర్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గని సంక్షేమాధికారి వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన టర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పన, పదోన్నతి, క్రమశిక్షణ చర్యలు లాంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలిపారు. జీఎం మాట్లాడుతూ సంక్షేమానికి సంబంధించి దరఖాస్తులు స్వీకరించిన వెంటనే తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగుల సర్వీస్ విషయాలకు సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. సమావేశంలో ఎస్‌వోటూ జీఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్టు అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు గుర్రం శ్రీహరి, వి.సునీల్‌ప్రసాద్, ఎండీ మతీన్ హుస్సేన్, పి.రాజేశం, ఎల్.రవిచంద్ర, సురేశ్, కార్యాలయ సిబ్బంది రాజు, అన్వేష్ పాల్గొన్నారు.

ప్రభావిత గ్రామాల అభివృద్ధికి సహకరించాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కౌశికహరి

పాలకుర్తి: బసంత్‌నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం యాజమాన్యం ప్రభావిత గ్రామాల అభివృద్ధికి సహకరించాలి గానీ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ నాయకుడు కౌశిక హరి అన్నారు. మండల పరిధిలోని ఈసాలతక్కళ్ళపల్లిలో శుక్రవారం పర్యటించిన ఆయనకు స్థానికులు పలు సమస్యలపై విన్నవించారు. స్థానిక అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం గ్రామ శివారులో మట్టికుప్పలు అడ్డుగా పోసి గ్రామస్తులు, పశువులు గుట్టకు వెళ్లకుండా దారిని మూసివేసిందని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు గ్రామశివారులో ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు రామగుండం మాజీ కార్పొరేటర్ కౌశిక లతతో కలిసి ఆయన మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్ట్ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

రజతోత్సవ సభ విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రామగిరి: బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు శంకేశీ రవీందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో చలో వరంగల్‌కు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వద్ద నిర్వహించనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్‌ఎస్ పోరాటం ప్రారంభమవుతుందన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, నాయకులు మ్యాదరబోయిన కుమార్‌యాదవ్, కాపురబోయిన భాస్కర్, బుర్ర శంకర్, ఆసం తిరుపతి, సత్యారెడ్డి, జాపతి శేఖర్, మొసలి రమేశ్, సాకేత్ పాల్గొన్నారు.

తప్పుడు పత్రాలు సమర్పించిన వారిపై కేసు

పెద్దపల్లిరూరల్: స్థానిక భూంనగర్ సర్వే నంబరు 694లోని 309 చదరపు గజాలకు సంబంధించి తప్పుడు ధ్రువీకరణపత్రాలు సమర్పించిన వారితోపాటు సహకరించిన పంచాయతీ కార్యదర్శిపై కేసు నమోదు చేసినట్టు తహసీల్దార్ రాజయ్య శుక్రవారం తెలిపారు. ప్రభుత్వాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చిన ఠాకూర్ మధుమిత, ఠాకూర్ శ్యామల, ఠాకూర్ అభిలాష్, ఠాకూర్ సాయి, సంతోష్, ప్రస్తుతం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో కార్యదర్శిగా పనిచేస్తున్న కిషోర్‌బాబుపై కేసు నమోదైందని తహసీల్దార్ పేర్కొన్నారు.

ధర్మ పరిరక్షణే ధ్యేయంగా ఉండాలి

సుల్తానాబాద్: మానవులందరూ ధర్మ పరిరక్షణ ధ్యేయంగా ఉండాలని సుల్తానాబాద్ వికాస తరంగిణి కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్, వికాస తరంగిణి ప్రజ్ఞ, కోఆర్డినేటర్, రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు వనజ వెంకటరమణ అన్నారు. పట్టణంలో శ్రీరంగం నల్లా చక్రవర్తుల శ్రీనివాస ఆచార్యుల జయంతి శుక్రవారం నిర్వహించారు.

దళితుల అభ్యున్నతికి నిరంతరం పాటుపడాలి



మంత్రితో సంతోష్

రామగుండం: దళితుల అభ్యున్నతికి నిరంతరం పాటుపడాలని, దళితుల కోసం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అర్హులకు చెందేలా ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సమితి జిల్లా అధ్యక్షుడు భూసిపాక సంతోష్ మహరాజ్ కోరారు. శుక్రవారం మంత్రి సీతక్కను కలిసి పలు అంశాలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రె రాజు, అశోక్, కిరణ్, భాస్కర్, సురేశ్, అంజయ్య, మహేశ్ ఉన్నారు.